ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 100 | గురువారం 8 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు



# పోలవరమే మన జీవనాడి

- ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు సందర్శన..
- ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనుల పర్యవేక్షణ..
- చివరి దశకు చేరుకున్న డయాఫ్రం వాల్ తనిఖీ..
- ప్రాజెక్ట్ వద్దే మంత్రులు, అధికారులతో సమీక్ష..
- నిర్దేశించిన గడువులోపు ప్రాజెక్టు పూర్తి కావాలని సిఎం ఆదేశం..

**పోలవరం (తెలుగోడు), జనవరి 7 :**

రాష్ట్ర జీవనాడిగా పోలవరం ప్రాజెక్టు నిలిచిపోనుందని ముఖ్యమంత్రి సిఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం పాజెక్టు నిర్మాణం పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు నేరుగా పోలవరం వెళ్లారు. ఎరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్‌తో పాటు... కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పర్యవేక్షంచారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న డయాఫ్రమ్ వాల్‌ను కూడా సీఎం తనిఖీ చేశారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ వద్దనే అధికారులతో సమీక్ష (మిగతా 2లో)



## సోషల్ మీడియా నియంత్రణకు లోకేష్‌కు
# ఏం అర్థమౌతుందీ.!



- యాక్టీవ్‌గా వున్న వైసీపీ కార్యకర్తలే లోకేష్ టార్గెట్
- సుప్రీం కోర్టు ఆదేశాలు కాదని సొంత రాజ్యాంగమా..
- గొంతులు నులిమే ప్రయత్నం..
- వైసీపీపై టీడీపీ వారు పెడుతున్న పోస్టులపై చర్యలేవీ..
- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్..

**అమరావతి (తెలుగోడు), జనవరి 7 :**

వైఎస్సార్సీపీ కార్యకర్తలే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పోలీసులను ఉసిగొల్పుతున్నారని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ను కాదని సొంత రాజ్యాంగం అమలు చేస్తా మంటే కుదరదు అని హెచ్చరించారు. సోషల్ మీడియా నియంత్రణ పేరుతో సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఉల్లంఘిస్తారా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ 'సోషల్ మీడియాపై నియంత్రణ పేరుతో గొంతులు నులుమాలంటే కుదరదు. సుప్రీంకోర్టు ఆదేశాలను కాదని రెడ్ బుక్ జ్యాంగంచేస్తారా? దీనిపై ప్రజా (మిగతా 2లో)

## అసెంబ్లీకి హాజరుకాని
# వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలు ?

- అసెంబ్లీకి రాకుండానే జీతాలు..
- సంతకాలు చేసి సమావేశాలకు గైర్హాజరు..
- వైసీపీ సభ్యుల తీరుపై అసెంబ్లీ ఎథిక్స్ కమిటీచర్చ
- జీతం తీసుకోని వైయస్ జగన్ మోహన్‌రెడ్డి..



**అమరావతి (తెలుగోడు), జనవరి 7 :**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారు. అయితే, కొందరు సభ్యులు సభకు వచ్చిన ట్లుగా సంతకాలు చేసి సమావేశాలకు గైర్హాజరు అవుతున్నారు. వైసీపీ సభ్యుల తీరు పైన అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ సమావేశం అయి చర్చించింది. కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పుడు వైసీపీ ఏం చేస్తుందనేది ఆసక్తి కరంగా మారు తోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితం అయింది. అసెంబ్లీ సీట్ల సంఖ్యలో 10 శాతం సీట్లు రాకపోవటంతో ప్రతిపక్ష హెూదా దక్కలేదు. అయితే, సభలో మిగిలిన సభ్యులంతా అధికార కూటమి సభ్యులు కావటంతో తమకే ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఇదే అంశం పైన కోర్టుకు వెళ్లింది. అసెంబ్లీలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం వేళ గవర్నర్ ప్రసంగాల సమయంలో మాత్రమే వైసీపీ సభ్యులు సభకు హాజరయ్యారు. అయితే, వైసీపీ సభ్యుల్లో మాజీ సీఎం జగన్ మాత్రమే ఎమ్మెల్యేగా జీతం తీసుకోవటం లేదని సభలోనే స్పీకర్ ప్రకటించారు. కాగా మిగిలిన సభ్యుల్లో కొందరు సభకు హాజరు కాకుండానే హాజరైనట్లుగా సంతకాలు చేస్తున్నారని (మిగతా 2లో)

# భారత్ భద్రతపై దృష్టి

- ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు
- అవేవీ పట్టించుకోలేదు..
- విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 7 :**

పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడం 2లో

# బడ్జెట్‌పై సందిగ్ధం

- ఆదివారం కావడంతో కొంత చర్చ..
- త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 7 :**

పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం 2లో

# కేంద్రంలో ఏపికి మరో బెర్తు

- మోడీ కేబినెట్ ప్రక్షాళన దిశగా అడుగులు..
- ఏపీకి మరో మంత్రిపదవి దక్కే అవకాశం..
- చంద్రబాబు, పవన్ ల ఛాయిస్..
- నాగబాబుకు కేంద్రమంత్రి పదవిపై ప్రతిపాదన...



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 7 :**

మోదీ కేబినెట్ ప్రక్షళన దిశగా అడుగులు వేస్తున్నారు. కొందరు సీనియర్లకు పార్టీ బాధ్యతలు అప్పగించి.. పార్టీ లో కొందరిని ప్రభుత్వంలోకి తీసుకునే ఆలోచన జరుగుతోంది. ఏపీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు పైనా చర్చ జరుగుతోందని తెలుస్తోంది.ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి దక్కనుంది. త్వరలో మోదీ నాయకత్వంలోని బీజేపీ పార్టీ త్వరలో కీలక రాష్ట్రాల ఎన్నికల ను ఎదుర్కోనుంది. ఈ సమయంలోనే కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా బీజేపీ అగ్రనాయకత్వం మిత్రపక్షలతో చర్చిస్తోంది. అందులో భాగంగా ఏపీలో టీడీపీ, జనసేన రెండు పార్టీలు మిత్రపక్షలుగా ఉండటంతో.. వారి నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తోంది. దీంతో.. ఇప్పుడు ఏపీ నుంచి కొత్తగా కేంద్రం మంత్రి అయ్యేది ఎవరనే చర్చ మొదలైంది.ఈ నెల 31 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వీటికి ముందే ప్రధాని మోదీ తన కేబినెట్ ను ప్రక్షళన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తో సహా మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతు న్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ (మిగతా 2లో)

## అభివృద్ధి కోసమే
# తక్కువ ధరలకు భూములు

- జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం..
- విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం..
- మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ ...




**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 7 :**

అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని (మిగతా 2లో)

## భారతీయులు అమెరికాలో
# చట్టవిరుద్ధ పనులు చేయొద్దు

- అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది..
- భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక..




**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 7 :**

ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ (మిగతా 2లో)

# ప్రాంతీయ భావోద్వేగాలతో ఆటలా

- గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు వద్దు..
- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి..
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు..
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి..
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు..
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం..
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు..
- జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం.
- మీడియాతో సిఎం చంద్రబాబు..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 7 :**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరైన పద్ధతి కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం 2లో

# పోలవరం మన జీవనాడి



(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించారు.పోలవరం ప్రాజెక్టు సైట్ వద్ద అధికారులతో సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్ధసారధి, నాదెండ్ల మనోహర్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లుకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టులో 87 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని, గడువులోగా మిగతా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలన్నారు. పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులపై యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయాలని సూచించారు.పోలవరం ఎడమ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కుడికాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు కూడా నీరు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్టు పనుల్ని తనిఖీ చేస్తానని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతున్నాయన్నారు. ఈ 18 నెలల కాలంలో 13 శాతం మేర ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 87.8 శాతం మేర జరిగింది. 2014-19 మధ్య కాలంలోనే ప్రాజెక్టులో సివిల్ పనులు 72 శాతం జరిగాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2025 వరకు 5 ఏళ్లలో కనీసం 2 శాతం పనులు కూడా చేపట్టలేదన్నారు. ఐదేళ్ల కాలంలో జరిగిన నష్టాన్ని పూరించేలా కృషి చేద్దామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రాంతీయ భావోద్వేగాలతో ఆటలా




(మొదటి పేజి (తరువాయి)

చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో

# బిజెపిని ఆదరించండి



హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 7 :

బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమనిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో పలుచోట్ల బిజెపి బలం చాటిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపిని ఆశీర్వదించాలన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో నిర్మించనున్న సింథటిక్ ట్రాక్ స్థలాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. స్థల విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.కోటి వ్యయంతో ఆధునిక పరికరాలను సమకూర్చానని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు. జమ్మికుంటలోని అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాలను కాపాడతానని, వరదకాలువ నిర్మాణాన్ని చేపడతామన్నారు.

# ఏపికి కేంద్రంలో మరో బెర్తు

(మొదటి పేజి (తరువాయి)

అన్నామైలకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది.అదే సమయంలో ఏపీ నుంచి రెండు మిత్రపక్ష పార్టీలు ఉండగా.. కేంద్రంలో రెండు మంత్రి పదవులు ఉన్నాయి. ఏపీ బీజేపీ నుంచి ఒకరు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఏపీ నుంచి కేంద్రంలో టీడీపీ నుంచే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు. టీడీపీకి ఒక కేంద్ర మంత్రి, మరొకటి సహాయ మంత్రి పదవి దక్కాయి. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు.కాగా, ఇప్పుడు మారుతున్న సమీకరణాల్లో భాగంగా కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీకి మరో మంత్రి పదవి పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కొత్తగా దక్కే మంత్రి పదవి పైన టీడీపీ, జనసేనలో ఎవరికి దక్కుతుందనేది చంద్రబాబు - పవన్ తీసుకునే తుది నిర్ణయం మేరకు ఉంటుందని తెలుస్తోంది. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు కీలకం కానున్నాయి. కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవి తీసుకోవాలని పవన్ తాజా ఆలోచనగా తెలుస్తోంది. జనసేన నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా, అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమా చారం. ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది. దీంతో, ప్రాంతీయ - సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో సీమ నుంచి రెడ్డి వర్గానికి అవకాశం పైనా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి పేరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా.. రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు పైన చర్చ జరుగుతోంది. రామ్మోహన్ ను విమానయానం నుంచి తప్పించి మరో కీలక శాఖ ఇస్తారని సమాచారం. దీంతో, మరో రెండు రోజుల్లో ఈ మార్పులు.. చేర్పుల పైన అధికారికంగా స్పష్టత రానుంది.

# తక్కువ ధరలకు భూములు

(మొదటి పేజి (తరువాయి)

మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్శించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

## పరువు నష్టం కేసులో

# విశాఖ కోర్టుకు నారాలోకేష్



విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 7 :


సాక్షి దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు..

# విశాఖ స్టీల్ ప్లాంట్‌పై దుష్ప్రచారం

**ప్లాంట్ భూములు ఎవ్వరికీ కేటయించేది లేదు ..భోగాపురం క్రెడిట్ కావాలంటే వైకాపా తీసుకోవచ్చు**

**అన్ని వైఫల్యాల క్రెడిట్ కూడా తీసుకుంటే మంచిది...మీడియాతో లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు**

విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 7 :



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప, మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికే తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ది పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

# భారత్ భద్రతపై దృష్టి

(మొదటి పేజి (తరువాయి)

పై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

# బడ్జెట్ పై సందిగ్ధం

(మొదటి పేజి (తరువాయి)

రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక్రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

# ఏం అర్హతుందీ..!

(మొదటి పేజి (తరువాయి)

పోరాటం చేస్తామన్నారు. అసలు సోషల్ మీడియా మీద సమీక్షలు, చర్యలకు మంత్రి లోకేష్కు ఏం అర్హత ఉంది?. సకల శాఖా మంత్రిగా లోకేష్ వ్యవహరించటం సబబు కాదు. సోషల్ మీడియా నియంత్రణ పేరుతో సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఉల్లంఘిస్తారా?.వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలను వేధించటానికే సోషల్ మీడియా నియంత్రణా?. సాక్ష మీడియా, ప్రశ్నించే గొంతులను నులుమేయటమే మీ పనా?. ఆర్టికల్-19కి విరుద్ధంగా వ్యవహరించే వారందరిపై చర్యలు తీసుకోవాలి. ప్రత్యర్థి పార్టీ నేతల కుటుంబాలపై ఐ-టీడీపీ పెడుతున్న పోస్టులపై ఏం చర్యలు తీసుకున్నారు?. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన పేరుతో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించినా కేసులు పెట్టటం ఏంటి?. ఐ-టీడీపీ, కొన్ని యూట్యూబ్ ఛానల్స్పై కోర్టుకు వెళ్తాం. లోకేష్ గురివింద గింజ సామెత లాగా వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా ఏపీలో అమలు చేయని వైనంపై కోర్టులోనే తేల్చుకుంటాం. అభ్యంతరకర పోస్టులన్నీ టీడీపీ సోషల్ మీడియా నుండే వస్తున్నాయి. లోకేష్ ముందుగా వారిపై చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

# వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలు

(మొదటి పేజి (తరువాయి)

జీత భత్యాలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. కాగా, ఇదే విషయం పైన అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ సమావేశం అయి చర్చించింది. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కాకుండా రిజిస్టర్‌లో సంతకాలు చేసి, జీతభత్యాలు తీసుకో వడంపై శాసనసభ ఎథిక్స్ కమిటీ దృష్టి సారించింది. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రాకుండా రిజిస్టర్ లో సంతకాలు పెట్టడం, జీతభత్యాలు తీసుకోవడం, అలాగే ఎమ్మెల్యేలు బహిరంగ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో అసభ్యపదజాలం వాడటంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేల హాజరు పట్టీని సమీక్షంచారు. ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటూ సభకు రావటం లేదని కమిటీ నిర్ధారించినట్లు తెలుస్తోంది.దీని పైన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించింది. ముందుగా ఆ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి కమిటీ ముందు వివరణ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాత వారిచ్చిన వివరణతో పాటుగా.. నిపుణుల అభిప్రాయం తీసుకొని సభ ముందు ఉంచాలని డిసైడ్ అయ్యారు. దీంతో.. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలకు ఎథిక్స్ కమిటీ నుంచి వచ్చే నోటీసులకు ఇచ్చే సమాధానాలు.. వీటికి అనుగుణంగా తీసుకునే చర్యల పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

# చట్టవిరుద్ధ పనులు చెయ్యొద్దు

అమరావతి (తెలుగోడు), జనవరి 5 :

విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికాలోకి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.



పట్టాదారు పాసుబుక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 7:** పెద్దవడుగూరు మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలకు సంభందించిన రైతులకు బుధవారం తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి రాష్ట్ర రాజముద్రతో కూడిన పాసుబుక్కులను పంపిణీ చేశారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలోని జేసీ దివాకర్ రెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ మీ భూమి పాసుబుక్కు మీద నేతల ఫోటోలు ఎందుకని ప్రశ్నించారు. ఇది మీ భూమి, మీకు మాత్రమే హక్కు ఉంటుందని అన్నారు. పెద్దవడుగూరు మండలానికి నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, రైతులు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బి.యాలేరులో పారిశుద్ధ్యం పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ

## పారిశుద్ధ్యం పనుల పరిశీలన

**ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ..**

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 7:** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ బుధవారం పరిశీలించారు. బి. యాలేరు, ఒడ్డుపల్లి, ఆత్మకూరు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేశారు. సంక్రాంతి నాటికి అన్ని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త గురించి వివరించి తప్పకుండా ఇళ్ల వద్దనే తడి చెత్త, పొడి చెత్త ఇచ్చే అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సచివాల సిబ్బందితో కలసి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి, పంచాయతీ సెక్రటరీ మురళి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌టియు నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 7:** గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన దారిలో నడవాలి ఒక టీచర్స్ కే సాధ్యమవుతుంది అలాంటిది స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణకు నన్ను ఆహ్వానించడం నాకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16000 వేల టీచర్స్ పోస్టులను భర్తీ చేశారన్నారు . టీచర్స్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. టీచర్స్ కు 1వ తేదీ జీతాలు వస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయులు మరియు గుత్తి పట్టణం, మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు , అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎస్‌టియు క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్, యూనియన్ నాయకులు



ఎస్‌టియు క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్, యూనియన్ నాయకులు

## కొత్త సాంస్కృతికి తెరలేపిన వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

**జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి హనకనహాళ్ అంజిబాబు..**



**కనేకల్ (తెలుగోడు), జనవరి 7:** రాయదుర్గం నియోజకవర్గంలో మునుపెన్నడు లేని విధంగా వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కొత్త సాంస్కృతికి తెర లేపారని జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి హనకనహాల్ అంజిబాబు తెలిపారు. నియోజకవర్గంలో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారన్నారు. కేవలం ద్వితీయశ్రేణి నాయకత్వం ఇస్తున్న సమాచారంతో ఆయన మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ఎంతమంది ఎన్ని అభాండాలు, నిందలు వేసినా ప్రజల అన్నీ గమనిస్తున్నారన్నారు. గత వైసీపీ పాలకులు చేయనటువంటి అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చేసి చూపిస్తున్నాన్నారు. కానీ వైసీపీ సమన్వయకర్త నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులుగా వ్యవహరిస్తున్నాన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కేవలం అభివృద్ధి మంత్రం జపిస్తున్నామే తప్ప మీలాగా నీచ, నికృష్టపు పనులు చేయడం లేదన్నారు వైసిపికి మనుగడ కరువవుతున్న తరుణంలో నోటికొచ్చినట్టు మాట్లాడటం ఆయన మనుగడను, ఉనికిని కాపాడుకున్నట్లు అవుతుంది తప్ప ఇంకొకటి కాదన్నారు. గతప్రభుత్వంలో మీరు చేసిన అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మట్టి, మద్యం, ఇసుక, మైనింగ్, బెట్టింగ్, దళితుల మీద దాడులు, బీసీల అణిచివేత ఇవన్నీ కూడా ప్రజలు అప్పుడే మరిచిపోయారనుకుంటే ఎట్లా అని అన్నారు. మీరు గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తి కాబట్టి కాస్తో కూస్తో గౌరవంగా బదులిస్తున్నామన్నారు. ముందు ముందు ఇదే పంథా కొనసాగిస్తామంటే తెలుగుదేశం కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సఖి సురక్షను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**కనేకల్ (తెలుగోడు), జనవరి 7:** ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం అమలు చేస్తున్న 'సఖి సురక్ష' కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కణేకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలుగుదేశం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు, లాలెప్ప, ఆదర్శ బ్యాంక్ సొసైటీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మాజీ ఎంపీపీ మాబు సాబ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళకు ప్రభుత్వం 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు ఈ పథకం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ముందుగానే పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాతో చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు సత్యకుమార్, నారాయణలు, అలాగే ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు, రాయదుర్గం నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే మహిళలు తమ ఆరోగ్య సమస్యలు, రోగ లక్షణాలను దాపరికం లేకుండా నిపుణులైన వైద్యులకు తెలియజేయాలని నాయకులు సూచించారు. స్థానికంగా నిర్వహించే పరీక్షల్లో ప్రాథమిక లక్షణాలు గుర్తిస్తే, అనంతపురంలో తదుపరి పరీక్షలకు సిఫారసు చేసి, అవసరమైన వారికి మెరుగైన ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న మహిళలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని అన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## గ్రామ దేవత కొల్లాపురమ్మ దేవి జాతర

**రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్లు గోవిందరెడ్డి పూజలు..**

**కనేకల్ (తెలుగోడు), జనవరి 7:** మండలం పరిధిలోని అంబాపురం గ్రామం లో గ్రామ దేవత శ్రీ కొల్లాపూరమ్మ దేవి ఊరు దేవరలో రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్లు గోవిందరెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఉదయం నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలైన అభిషేకం, కుంకుమ అర్చన, తీర్థప్రసాద వినియోగాలు తదితర పూజలు నిర్వహించారు. అంబాపురం గ్రామం లో స్థానికులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీ కొల్లాపూరమ్మ దేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారు. దేవర ను తిలకించడానికి అనేక ప్రాంతాలు కనేకల్, ఎర్రగుంట, జక్కలవడికి, కనేకల్ క్రాస్, గంగలాపురం, సొల్లాపురం, మాల్యం, గరుడ చెడు తదితర గ్రామాల నుండి భక్తాదులు విచ్చేశారు. రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మరియు ఇతర మండల నాయకులు పలువురు సర్పంచులు, అనుబంధ విభగాల కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూరమ్మ దేవత



కొల్లాపూరమ్మ దేవతను దర్శించుకుంటున్న రాయదుర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

## డి.కొండాపురం బెస్త సేవా సంఘం ఏర్పాటు

**రాయదుర్గం (తెలుగోడు), జనవరి 7:** రాయదుర్గం నియోజకవర్గం డి.కొండాపురం గ్రామంలో బెస్త సేవా సంఘం గ్రామశాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రమణ మాట్లాడుతూ బెస్త జాతి సంరక్షణ కోసం సంఘం చాలా అవసరమని అన్నారు. సంఘం వల్లనే ఐకమత్యం పెరిగి మన అవసరాలను తీర్చుకునే వీలుంటుందన్నారు.

బెస్తలు రాజకీయంగా ఎదగాలని, అన్ని సమస్యలకు పరిష్కారం రాజకీయ వ్యవస్థ ఒక్కటేనని అన్నారు. రాజకీయ వ్యవస్థలో బెస్తలు బలంగా లేకపోవడమే మన బలహీనత అని అన్నారు. ఆ బలహీనతను అధిగమించి, రాజకీయంగా ఎదగాలని అందుకు జిల్లా బెస్త సేవా సంఘం అన్ని విధాలుగా సహకారిస్తుందని తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రమణ



పాల్గొన్న బెస్త కులస్తులు

కొండాపురం గ్రామంలో బెస్తలు శ్మశానవాటిక సమస్య ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బెస్తల కులదైవం గంగమ్మ దేవాలయాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, జిల్లా నాయకులు శంకర్, పూలచెర్ల నరేష్, శింగనమల బెస్త సేవా సంఘం కార్యదర్శి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం గ్రామ శాఖను ప్రకటించారు. అధ్యక్షులుగా బెస్త మహేష్, ఉపాధ్యక్షులుగా శివ, ప్రభాకర్, గౌరవ అధ్యక్షులుగా డి.నాగేంద్ర, కార్యదర్శిగా సురేష్, సహాయ కార్యదర్శిగా యు.సురేష్, ట్రెజరర్‌గా జి రాఘవేంద్ర, 20మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## అనాథ విద్యార్థులకు అన్నప్రసాద వితరణ

**ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 7:** స్థానిక పప్పూరురోడ్‌లోని సౌభాగ్య సింధు బాల కళ్యాణ ఆశ్రమంలో అనాథ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అల్పాహారం, రెండు పూటల భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ మాట్లాడుతూ ఈ విధంగా నిరుపేద చున్నారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసే భాగ్యం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ చిన్నారుల కోసం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కరుణాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఆశ్రమంలో చిన్నారులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం



భోజనం చేస్తున్న చిన్నారులు

## ఆముదం పంట దగ్ధం

**రైతుకు రూ. లక్ష నష్టం..**

**యాడికి (తెలుగోడు), జనవరి 7 :** యాడికి మండల పరిధిలోని పుప్పాల గ్రామంలో రైతు చంద్రశేఖర్‌కు చెందిన ఆముదాల పంట కోసి కుప్పవేయగా మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టి దగ్ధం చేశారు దీంతో దాదాపు లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయారు. పుప్పాల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు మూడు ఎకరాల పొలంలో ఆముదాల పంట వేసి పంట సాగు చేశారు. పంట చేతికి రావడంతో కోసి కుప్ప వేశాడు. బుధవారం మిషన్ ద్వారా ఆముదాలను తీయాలని నిర్ణయించాడు. అయితే మంగళవారం రాత్రి కుప్ప వేసిన ఆముదం పంటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అంతా కాలిపోయింది. బుధవారం యాడికి పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన అధికారులు గ్రామానికి చేరుకుని ఘటనను పరిశీలించారు. విచారణ చేపడుతున్నారు.

## నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

**ఎంపిడిఓ వీర రాజు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 7 :** యాడికి మండలం కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ భవనంలో గురువారం సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వీర రాజు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు జరుగునని, సర్వసభ్య సమావేశం నందు త్రాగునీరు, పారిశుద్ధ్యం, పశుపోషణ, వ్యవసాయం, గ్రామీణ ఉపాది హామీ పథకం, విద్య, రెవిన్యు, స్త్రీ,శిశు సంక్షమం, సాంఘీక సంక్షమం (వసతి గృహం), వెలుగు, వైద్యం-ఆరోగ్యం, విద్యుత్, రవాణా (ఎ.పి.స్ ఆర్ టి సి), హర్టికల్చర్, వాటర్ షెడ్ పనులు, గృహ నిర్మాణం అడవులు, తదితర అంశాలపై గత మూడు నెలల నుండి జరిగిన పనులు పై చర్చ జరగబోయే అభివృద్ధి పనుల పై చర్చించడం జరుగునని తెలిపారు. ఈ సమావేశం నకు సర్పంచులు. ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీటీవో వీర రాజు తెలిపారు.



## మత్స్యకారుల కోసం అంకితభావంతో పనిచేయాలి

**మంత్రి అచ్చెన్నాయుడు ..**

**అమరావతి (తెలుగోడు), జనవరి 7:** రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్‌కు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షమమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి మత్స్యకారుడికి చేరేలా కృషి చేయాలని కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సహకార సంఘాల ద్వారా పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, సంక్షమ కార్యక్రమాల అమలుకు పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. నూతన కమిటీ సమన్వయంతో, అంకితభావంతో పనిచేస్తే మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్, వైస్ చైర్మన్ రంగారావు, జిల్లా అధ్యక్షులు కొండూరు పాల్ శెట్టి , శ్రీనివాస్, పాపారావు, నగేష్, గురునాథం, భూ శంకర్, పేరయ్య , జీవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



వాసుపై దుండగులు విసిరిన కత్తి

## జిఆర్‌పి కానిస్టేబుల్ ఇంటిపై దాడి

**గుత్తి (తెలుగోడు), జనవరి 7:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని లచ్చనిపల్లి రోడ్డులో నివాసముండే జిఆర్‌పి కానిస్టేబుల్ వాసు ఇంటిపై బుధవారం దాడి జరిగింది. ఈ సంఘటనలో వాసు జీపు అద్దాలు ధ్వంసం కావడంతో పాటు వాసు తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో గల స్థల వివాదంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వాసు ఇంటిపై మూకుమ్మడిగా దాడికి దిగారు. దుండగులు దాడి నుండి తప్పించుకోవటానికి వాసు ఇంటి తలుపులు వేసుకోగా అతనిపై దుండగులు రాళ్లు కర్రలు కత్తులతో దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. సంఘటనలో వాసవికి సంబంధించిన స్కార్పియో వాహనం అద్దాలు కొంచెం కావడంతో పాటు ఇంటి తలుపులు ధ్వంసం చేసి, ఇంట్లోనే ఖరీదైన టీవీ ఇతర వస్తువులను దుండగులు ధ్వంసం చేశారు.సంఘటనపై గుత్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు



దుండగుల దాడిలో ధ్వంసమైన స్కార్పియో


ఎస్ఐ గౌతమిని సన్మానించిన వైకాపా నాయకులు

## ఎస్ఐ గౌతమిని కలిసిన వైకాపా నాయకులు

**రోళ్ల (తెలుగోడు), జనవరి 7 :**
రోళ్ల స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గౌతమిని వైస్సార్ నాయకులు బుధవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా కార్యదర్శి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ మహంతేష్, రోళ్ల వైస్ సర్పంచ్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఇనగలూరు పంచాయతీలో చింతతోపు వేలంపాట

*పంచాయితీ అభివృద్ధి అధికారి హెచ్. రంగనాథ్..*

**అగళి (తెలుగోడు), జనవరి 7:**
మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ పంచాయతీలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింతచెట్ల ఫలసాయానికి శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పద్మ, పంచాయతీ



అభివృద్ధి అధికారి హెచ్.రంగనాథ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ మొత్తం వాపస్ ఇవ్వబడదన్నారు. మిగతా వారికి వెనక్కి ఇస్తామని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డులు వెంట తీసుకురావాలన్నారు. వేలంపాట దక్కించుకున్న వారు వేలం పాట పాడిన రోజు సాయంత్రం ఐదు గంటల లోపు పాట పాడిన మొత్తం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

## వివాహిత అదృశ్యం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 7**
బత్తలపల్లి మండలం, నెత్తివారంపల్లి గ్రామానికి చెందిన అంజలి అనే మహిళా కనిపించడం లేదని బుధవారం ఆమె భర్త శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెత్తివారంపలికి చెందిన ఆసుగుండ్ల శివయ్య భార్య అంజలి, ఈనెల 5వ తేదీ రాత్రి తమ బంధువుల డెలివరీ నిమిత్తం ఆర్డిటి ఆసుపత్రికి వచ్చారు. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఆమె ఆసుపత్రి నుండి బయటికి వెళ్లిపోయిందని భర్త శివయ్య, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాలలో, వెతికిన ఆమె ఆచూకీ లభించకపోవడంతో బుధవారం భర్త శివయ్య స్థానిక బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కడుపునొప్పి తాళలేక వృద్ధురాలి మృతి

**రోళ్ల (తెలుగోడు), జనవరి 7 :**
రోళ్ల మండలం సిఎం ఘట్ట గ్రామం, బంద్రేపల్లి క్రాస్ వద్ద నివాసం ఉంటున్నా రంగస్వామప్ప భార్య బోయ లక్ష్మమ్మ (65) అనే వృద్ధురాలు కడుపునొప్పి తాళలేక ఒంటి పై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.. తీవ్రంగా గాయ పడిన బోయలక్ష్మమ్మను కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల కోసం కర్ణాటక రాష్ట్రం తుమకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.. సాయంత్రం చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతి చెందింది.. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు..ఈ సంఘటన పై కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

## 12న చింతతోపు వేలంపాట

*పంచాయతీ అభివృద్ధి అధికారి హెచ్. రంగనాథ్..*

**అగళి (తెలుగోడు), జనవరి 7:**
అగళి గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింతచెట్ల ఫలసాయానికి ఈనెల 12న ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ(సచివాలయం) కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన, డిప్యూటీ ఎంపీడీవో పద్మ సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి హెచ్. రంగనాథ్ తెలిపారు.



వేలంలో పాల్గొనేవారు వేలం పాట ప్రారంభానికి ముందుగా రూ.5000 ధరావతు పైకం చెల్లించాలని తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ మొత్తం 5000 వాపస్ ఇవ్వరన్నారు. మిగతా వారికి వెనక్కి ఇస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డులు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వేలంపాట దక్కించుకున్న వారు అదే రోజు సాయంత్రం ఐదు గంటల లోపు పాట పాడిన మొత్తం డబ్బు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల ప్రజలు వేలంలో పాల్గొని పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమరాపురం చెరువు పరిశీలన

### రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ నాగరాజు.. సూపరింటెండింగ్ ఇంజనీర్ స్వరూప్ ..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 7**
మండలంలోని బసవన్నపల్లి, నుంచి ఆలదపల్లి, చిట్టనడుకు మీదుగా అమరాపురం చెరువుకు వెళ్లే హంద్రీనీవా కాలువను రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ నాగరాజు సూపరింటెండింగ్ ఇంజనీర్ స్వరూప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి పరిశీలించారు. అమరాపురం చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగు నీరు అందించేందుకు అమరాపురం చెరువును బుధవారం పరిశీలించారు.


చిట్టనడుకు వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు


అమరాపురం చెరువును పరిశీలిస్తున్న రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ నాగరాజు, సూపరింటెండింగ్ ఇంజనీర్ స్వరూప్

ఇందులో హెచ్ ఎన్ ఎస్ ఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, హంద్రీనీవా ఎస్సీ స్వరూప్, ఏ ఈ నాగరాజు, అమరాపురం చెరువు ప్రాంతాన్ని మరియు చెరువు తూము, చెరువు పరిసర ప్రాంతాలను అదేవిధంగా చెరువులో నీటి సామర్థ్యంపరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుల సమక్షంలో చెరువు ప్రాంతాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు. సత్వరమే అమరాపురం చెరువునకు కృష్ణా జలాలను నింపాలని కోరారు.

ఈ కార్యక్రమంల రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, రిటైర్డ్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి మల్లికార్జున, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి,మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, పంచాయతీ టీడీపీ కన్వీనర్ నాగరాజు, వలస రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


హల్కూర్ వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు. హంద్రీనీవా కాలువ వద్ద దేశం పార్టీ నాయకులు

# మధూడిలో పిచ్చికుక్క స్వైరవిహారం..

### ఒకేరోజు ఏడుగురికి గాయాలు.. ఐదుగురికి తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం..

**అగళి (తెలుగోడు), జనవరి 7:**
మండల పరిధిలోని మధూడి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఏడు మందిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళగా అక్కడ వైద్య సిబ్బంది మందులు అందుబాటులో లేవని తెలిపినట్లు బాధితులు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక రొళ్ళ మండలానికి వెళ్లి చికిత్స తీసుకున్నారు. ఏడుగురిలో ఐదుగురు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న అగళి మండల కన్వీనర్ తిప్పేస్వామి, నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షుడు రాజన్న వెంటనే రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.


డాక్టర్‌తో మాట్లాడుతున్న అగళి మండల నాయకులు

స్థానిక సర్పంచ్ శివకుమార్ బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.
ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కుక్క కాటుకు మందులు లేకపోవడం శోచనీయమని మండల ప్రజలు విమర్శిస్తున్నారు


బాధితులను పరామర్శిస్తున్న కన్వీనర్ తిప్పేస్వామి, కల్చరల్ సెల్ అధ్యక్షుడు రాజన్న

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**నందిగామ (తెలుగోడు), జనవరి 7 :**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే..ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 145 ప్రభుత్వ పాఠశాలలకు ఎంపీ కేశినేని క్రీడా వికాసం పేరుతో స్పోర్ట్స్ కిట్స్ పంపిణి చేయటం హర్షణీయమని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యాశాఖలో వినూతన్న మార్పులకు శ్రీకారం చుట్టారని,. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.
సొంత నిధులతో 8 క్రీడలకు సంబంధించిన క్రీడావస్తువులతో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయటానికి స్ఫూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రౌండ్స్ అధ్వాన్నంగా తయారై విద్యార్థులు ఆటలకు దూరంగా వున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లోనే కాదు ఆటల్లో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు.

# వక్క రైతులకు అవగాహన

**అమరాపురం (తెలుగోడు), జనవరి 7 :**
వక్క పంట సాగు చేసే రైతులకు బెంగళూర్ వృత్తి స్వచ్ఛంద సంస్థ అధికారులు శ్రీనివాసులు, నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వక్క ఉత్పత్తి అధికంగా పండిస్తున్నారని అయితే వక్క పంట ఇంటికి వచ్చిన తర్వాత వక్కను ఏ విధంగా రీడింగ్ చేయాలి అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. వక్క కోసిన తర్వాత యంత్రాల ద్వారా వక్కను


మాట్లాడుతున్న వృత్తి స్వచ్ఛంద సంస్థ అధికారులు.


సమావేశంలో పాల్గొన్న రైతులు

వేరుచేసి ఉడకబెట్టి ఎండలో ఆరు రోజులపాటు ఎండబెట్టి ఎండిన వక్కలు నాణ్యమైన మంచి ధర రావడంతో పాటు అధికంగా ఆదాయం పొందవచ్చని ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది .గ్రేడింగ్ చేసిన వక్కను రైతు ఇంటి వద్దకు వచ్చి తాము కొనుగోలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పూజ, శ్వేత, శంకరమ్మ, నాగరాజు రైతులు ఎంజేరప్ప, సిద్దేశ్వర, హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారి అరుణ్ కుమార్

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 7**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆదేశాల మేరకు బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారిచే వైద్య శిబిరంతో పాటు హెచ్ఐవీ, ఎయిడ్స్పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బర్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. జోనర్ సూపర్వైజర్ వెంకటశ్రీరాములు మాట్లాడుతూ హెచ్ఐవీ ఎలా వస్తుంది,ఎలా రాదు, రాకుండా ఎలాంటి జాగ్రలు, హెచ్ఐవీ, టీవీ సంబంధం గురించి అలాగే సుఖవ్యాధులు, టీబి లక్షణాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారి అయినా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకొని వారి స్థితిని వారు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎలాహెచ్పి శ్రీదేవి, ఏఎన్ఎం గంగాదేవి, లింక్ వర్కర్స్ విజయ్, ఆనంద్, స్వప్న, రాజేశ్వరి, ఆశా వర్కర్, బార్గెట్ గ్రూపు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేపల్లి ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

*ఎంఈఓ - 2 సిఎస్ నాయుడు*

**అగళి (తెలుగోడు), జనవరి 7:**
మండలం పరిధిలోని ఇరిగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎం ఇ ఓ -2 చంద్రశేఖర్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలన చేశారు. ప్రధానంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర తో మాట్లాడుతూ విద్యార్థులకు గుణత్మాకమైన విద్యను అందించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని తెలియజేశారు. అనంతరం క్లాస్ రూమ్ లో కి వెళ్లి విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ చదువు పట్ల ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు


విద్యార్థినితో మాట్లాడుతున్న ఎంఈఓ-2చంద్రశేఖర్ నాయుడు


ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రతో మాట్లాడుతున్న ఎంఈఓ- 2 చంద్రశేఖర్ నాయుడు

## దిశా కమిటీ సమావేశం

*మాజీ ఎంపీపీ మీనాక్షి..*

**అమరాపురం (తెలుగోడు), జనవరి 7 :**
పుట్టపర్తిలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశానికి మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి హాజరైనారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మండలంలో ప్రజలకు అవగాహన కల్పించాలని దిశ కమిటీ చైర్మన్ ఎం.పీ. పార్థసారథి కోరారు.


ఎంపీ పార్థసారథితో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి

## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**రోళ్ల (తెలుగోడు), జనవరి 7 :**
మడకశిర మండలం కల్లుమర్రి గ్రామపంచాయతీ సచివాలయంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ బుక్ లు పంపిణీ చేశారు. శాసనసభ్యులు ఎంయస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, తహసీల్దార్ చక్రవర్తి, మండల సర్వేయర్ హరీష్ రాజముద్ర కలిగిన పాసుబుక్కులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, కల్లుమర్రి గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు డీలర్లు వైస్ సర్పంచు వార్డ్ నెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ కల్లుమర్రి పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ కన్వీనర్ నాగరాజు


రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల పార్టీ కన్వీనర్ నాగరాజు



టెన్త్ విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇస్తున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని

# టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయండి

**తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆదేశించారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ గీతా ప్రియదర్శిని టెన్త్ విద్యార్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎంత కష్టమైన అంశానైనా ఇష్టంతో చదివితే తప్పనిసరిగా ఫలితం లభిస్తుందని హితవు పలికారు. అన్ని సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివితే తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. టెన్త్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన 100 ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి టెన్త్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, వీఆర్వో నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతన్నలకు అందజేసి వారి గౌరవాన్ని పెంచారని ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో వీఆర్వో విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో ముద్రించుకొని రైతులను అగౌరవ పరిస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేసి గౌరవాన్ని పెంచారన్నారు. సీఎం చంద్రబాబు నిర్ణయం రైతులు తల ఎత్తుకొనేలా చేసిందని తెలిపారు. గ్రామంలోని రైతులందరూ వీఆర్వోలకు సహకారించి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమేశప్ప, సోమన్న, బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవమ్మ జాతరకు హాజరైన ఎంపిలు

**కళ్యాణదుర్గం (తెలుగోడు), జనవరి 7 :**
ఉరవకొండ రూరల్ మండలం రాకెట్ల గ్రామంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ ఆహ్వానం మేరకు శ్రీ దేవమ్మ జాతరకు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారది, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబ, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణ నాయకులు తదితరులు హాజరైనారు.




# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

**వసతులపై ఎస్ఓపై మండిపాటు.. ఏపీసీ డాక్టర్ ఎన్బీ లోకరాజ్**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్బీ లోకరాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల భోజన వసతిని పరిశీలించారు. సన్న బియ్యంకు బదలు లావు బియ్యంతో భోజన తయారు చేయడంపై విద్యాలయం ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్, వెండర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రసం నాసిరకంగా ఉందన్నారు. కోడిగుడ్డు కరి సైతం తక్కువ మోతాదులో ఉండడంతో బాలికలకు సమకూర్చే భోజన వసతిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇక్కడి సిబ్బంది మెనూ పాటించడంలేదని ఏపీసీ డాక్టర్ ఎన్బీ లోకరాజ్ తెలిపారు. కేజీబీవీలో భోజన వసతి అవకతవకలపై త్వరలో ఎస్ఓకు, వెండర్ కు నోటీసులు జారీ చేశామన్నారు.



కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ లోకరాజ్





లావు బియ్యంతో భోజనం తయారు చేసిన దృశ్యం. నాసిరకం రసం

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2 నందు బాల్య వివాహాలు - ఎదురయ్యే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరమన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని సూచించారు. గ్రామాల్లో మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలల విద్య మరియు భద్రత కోసం గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ రహిత గ్రామాల సాకారానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం



అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న సూపర్ వైజర్ విజయ కుమారి

# ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన సదస్సు

**మండల వ్యవసాయ అధికారిణి సుచరిత..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
పెద్దకడబూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం - 1లో మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో బుధవారం రైతులు, పొదుపు మహిళలకు ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పొదుపు సంఘంలోని రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పాదకాలు సాముహికంగా తయారు చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరం మేరకు అప్పులు మంజూరు చేయాలన్నారు. సంఘ సభ్యులు అందరూ పెరటి తోటలు సాగు చేయాలని , ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పర్యవేక్షణ మరియు పుస్తకాల నిర్వహణ చేపట్టాలని, 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచాలని, (సజీవ వేరు వ్యవస్థ సూత్రం) పంట వైవిధ్యత, పంట అవశేషాలతో భూమిని కప్పి ఉంచాలని సూచించారు. (సజీవ మొక్కలు లేని పక్షంలో) తేలికపాటి దుక్కులు- దుక్కులేని సాగు రైతులు సొంత విత్తనాలు వాడాలన్నారు. దేశవాళీ విత్తనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పశువులను వ్యవసాయంలో అనుసంధానం చేయాలన్నారు. జీవ ఉత్ప్రేరకాలను ఉపయోగించి నేలలోని సూక్ష్మ జీవులను ప్రేరేపించడం, మెరుగైన వ్యవసాయ పద్ధతులు మరియు కషాయాల ద్వారా చీడపీడల యాజమాన్యం, ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు, శిలీంద్ర నాశకాలు మరియు కలుపు మందులు వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ, రైతులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏవో సుచరిత



సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జాగ్రత్త...

**విలువైన వస్తువులు లాకర్లలో భద్రపరుచుకోండి.. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్..**



**ఆదోని (తెలుగోడు), జనవరి 7 :**
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సెలవులలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలు విలువైన వస్తువులు లాకర్లలో భద్రపరుచుకోవాలని, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు వెళ్లే ముందు తప్పనిసరిగా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందన్నారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పండుగకు ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దన్నారు. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ల కాలనీ వాసులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని, భద్రత మరింత మెరుగుపడుతుందన్నారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను తిరస్కరించాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదన్నారు. బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమన్నారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చన్నారు. నేరాల నివారణకు, అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించడం ద్వారా సహకరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు , జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కన్పిస్తే , అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112 కు గాని , డయల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సూచనలు దొంగతనాల వంటి నేరాలను అరికట్టి, పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి సహాయపడతాయని డిఐజి కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# బాలసదనంలో అనాథ పిల్లల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 7 :**
అనంతపురం బుడ్డప్ప నగర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంలో ప్రవేశం కోసం అర్హులైన అమ్మాయిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా బుధవారం తెలిపారు. తల్లిదండ్రులు లేని, తల్లి లేక తండ్రి లేని, నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉంటుందని వివరించారు. ఆరేళ్లు పైబడి 11 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అమ్మాయిలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. బాలసదనంలో చేరే అమ్మాయిలకు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు ట్యూషన్, లైబ్రరీ, వైద్యం, ఆహ్లాదకరం వాతావరణం, ఆటలు, మెనూ ప్రకారం మంచి భోజన, వసతి కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సహకార బ్యాంకు ఉద్యోగుల రిలే దీక్షలకు మద్దతు

**సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ..**

**ఆదోని (తెలుగోడు), జనవరి 7 :**
ఆదోనిలోని కేంద్ర సహకార సంఘం డివిజన్ బ్రాంచ్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దీక్ష శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.లింగన్న, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మన్న, సిఐటియు ఆదోని పట్టణ అధ్యక్షులు గోపాల్ కార్యదర్శి తిప్పన్న మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగులు వారి న్యాయమైన సమస్యల కోసం గత ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుల్లిన ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం వల్లనే ఈరోజు దీక్షలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వారి న్యాయమైన కోరికలు ప్రధానంగా జీవో నెంబర్ 36 అమలు చేయాలని, 2019 24 సంవత్సరాలకు సంబంధించిన వేతన సవరణ మరియు మధ్యంతర భృతి ఇవ్వాలని, సహకార సంఘాల ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62 కు పెంచాలని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను పర్మెంటు ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాచుటీ చెల్లించాలని, ఐదు లక్షలకు పైగా బీమా సౌకర్యం కల్పించాలని, పిఎసిఎస్ లకు స్వయంప్రతిపత్తి కల్పించి రైతులకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.



నిరాహార దీక్ష చేస్తున్న సహకార బ్యాంకు ఉద్యోగులు



దీక్షలకు మద్దతు తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 7 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ నరసప్ప (32) గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు నరసప్ప మంగళవారం అందరు కూలీలతో కలిసి గ్రామ శివారుల్లో ఉపాధి పనికి వెళ్లారు. ఉపాధి పని ముగించుకొని ఇంటికి వచ్చి ఛాతి దగ్గర నొప్పిగా ఉందని కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన బంధువులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్యా, ఒక బాబు ఉన్నారు.



నరసప్ప (ఫైల్ ఫోటో)



పూజల్లో పాల్గొన్న నాయకులు

# ఘనంగా బనాశంకరి కుంభోత్సవం

**ఆదోని (తెలుగోడు), జనవరి 7 :**
ఆదోని డివిజన్లోని సులేకేరి బనాశంకరి కుంభోత్సవం, ఏరిగేరి బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం పూజలు చేశారు చేశారు.ప్రాచీన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ ప్రజలతో మమేకమై పనిచేయడమే టీడీపీ నాయకత్వ ధ్యేయమని ఎన్. రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ,సతీష్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్ కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ రాజా నందన్,చిన్న, ఏరిగేరి గ్రామం నాయకులు రామలింగ, గ్రామ అధ్యక్షులు బసవరాజు, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ రమేష్ ఎస్సీ సెల్ వీరేష్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మహిళా పిఎస్ డిఎస్పి ఇందిర ..**

**కదిరి (తెలుగోడు), జనవరి 7 :**
విద్యార్థులు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పుట్టపర్తి మహిళా పిఎస్ డిఎస్పి ఇందిర సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మహిళా పిఎస్ డిఎస్పీ ఇందిరా,మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, కదిరి టౌన్‌కు చెందిన ఎస్ఐ భువనేశ్వరి, కదిరి శక్తి టీమ్‌తో కలిసి కదిరి టౌన్ పరిధిలోని కుటాగుల్ల బ్లూమూన్ డిగ్రీ కాలేజిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించుటకు పోక్సో కేసులపై ప్రొజెక్టర్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు. అలాగే శక్తి యాప్ ప్రాధాన్యత, పోలీస్ అత్యవసర సంప్రదింపు నంబర్లు 100/112, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాల నివారణ చట్టం, మహిళలు , పిల్లలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, మంచి స్పర్శ ఉ చెడు స్పర్శ అంశాలపై కూడా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.



# సీనియర్ జర్నలిస్ట్ దేవప్రసాద్‌కు ఘన నివాళి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 7 :**
సీనియర్ జర్నలిస్ట్ నందిని దేవ ప్రసాద్ తొలి వర్ధంతి సందర్భంగా ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు ఘనంగా నివాళు లర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నివాళి కార్యక్రమంలో రవికుమార్, డేవిడ్, రమేష్ రెడ్డి,దాదు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





# బెస్తరపల్లిలో జన జాతర...

*జీకే కృష్ణ మూర్తి విందు... ప్రజలకు కనివిందు విందుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు, వైసీపీ శ్రేణులు. ..*

**కళ్యాణదుర్గం (తెలుగోడు), జనవరి 7:**
కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో శ్రీ సవారమ్మ జాతర సందర్భంగా బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో జన జాతర కన్పించింది. జీకే కృష్ణమూర్తి గారు ప్రజలు, వైసీపీ శ్రేణుల కోసం ఏర్పాటు చేసిన విందు ప్రజలకు కనువిందుగా కన్పించింది. ఉదయం 8.30 నుండి ప్రారంభమైన విందు కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. విందు ప్రాంగణం మొత్తం జనంతో నిండిపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పల్లె ప్రాంతాల్లో నగర సొయాగం ఉట్టిపడేలా విందు ఏర్పాట్ల పై వచ్చిన ప్రజలు, వైసీపీ శ్రేణులు ఫిదా అయ్యారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన జీకే కృష్ణ మూర్తి అసమాన్య సంకల్పం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచేలా పల్లె సీమలో ఈ విందు ఇవ్వడం నియోజకవర్గం వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది.ఒక బీసీ నేత ఈ స్థాయిలో విందు ఇవ్వడంపై ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో రాజకియంగా చర్చకు దారితీసింది.

బెస్తరపల్లి వ్యాపారవేత్త కృష్ణమూర్తి ఆహ్వానం మేరకు బెస్తరపల్లి గ్రామ దేవత శ్రీశ్రీ శ్రీ సవరమ్మ దేవి జాతరకు అఖిల భారతీయ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పూజారి రాజశేఖర్ యాదవ్, అనంతరం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గంటెశీ ప్రభాకర్ యాదవ్ హాజరైనారు. వీరు ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణమూర్తి యాదవ్ యాదవ సంఘం నాయకులుతో కలిసి ఉమ్మడి జిల్లా యాదవ సంఘం అభివృద్ధి , యాదవుల ఐక్యత కోసం ముందుకు ఎలా వెళ్లాలని మాట్లాడుకోవడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థలలో మన జనాభా ప్రతిపాదికన ఎక్కువ సీట్లు ఇవ్వాలని అన్ని పార్టీలకి డిమాండ్ చేయాలని ఉద్దేశంతో త్వరలో అన్ని మండలాలు యాదవ సంఘం సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. వఇ ఎంపీపీ రామాంజనేయులు, శ్రీనివాసులు మొదలైన యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి

*సిడిపిఓ నాగమల్లేశ్వరి..*

**రొళ్ల (తెలుగోడు), జనవరి 7**
బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని బి.జి హళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లతో కలిసి బాల్య వివాహ రహిత భారత్ సమావేశం నిర్వహించారు. బాలల హక్కులు,వారి పరిరక్షణ లైంగిక వేధింపుల నుండి బాలలకు రక్షణ, సాంకేతిక మాధ్యమాల ద్వారా బాలికల పై జరుగుతున్న దోపిడి నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగౌడు, ఉపాధ్యాయులు రుబియానాజ్, రామాంజనేయులు మునిస్వామి,మహిళా పోలీసు సరస్వతి అంగన్వాడి కార్యకర్తలు ఇందిరమ్మ,ఎం.రత్నమ్మ హెచ్.ఎల్ మంజుళ తదితరులు పాల్గొన్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ నాగమల్లేశ్వరి

# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 7**
సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి గృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ స్థాపించి నూరు సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు శత వార్షికోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగానే జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం నగరంలో తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ శత వార్షికోత్సవాలకు మన జిల్లా నుండి 50 వేల మంది కార్మిక, కర్షక, ప్రజా సంఘాల, సిపిఐ పార్టీ నాయకులు, రైతు కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# రబీ పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**మాచనపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.. ఏవో అమర్నాథరెడ్డి ..**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 7:**
మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రబీ సీజన్‌లో సాగు చేస్తున్న ప్రతి పంటను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.
రైతులు తమ పొలాల్లో సాగు చేసిన మినుము, జొన్న, మొక్కజొన్న, శనగ, నువ్వులు, వేరుశనగ వంటి పంటల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ వెంట పొలానికి సంబంధించిన వన్ బి ( 1–బి), ఆధార్ కారు, ఫోన్ నెంబరును గ్రామ వ్యవసాయ సహాయకులకు అందించి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం శనగ పంట పూత దశలో ఉన్నందున, అధిక దిగుబడి కోసం ఎకరాకు ఒక కేజీ చొప్పున 13:0:45 (పొటాషియం నైట్రేట్) పోషకాన్ని పిచికారీ చేయాలని రైతులకు సాంకేతిక సలహాలు అందించారు. ఖరీఫ్ సీజన్‌లో పండించిన వరిని ప్రభుత్వం క్వింటాకు రూ. 2,389 చొప్పున మద్దతు ధరతో సేకరిస్తోందని, రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని లాభపడాలని సూచించారు. వేరుశనగ సాగు చేసే రైతుల కోసం సబ్సిడీపై జిప్సం అందజేస్తున్నట్లు తెలిపారు. 50 కేజీల బస్తా ధర రూ. 180 గా నిర్ణయించారని, పంట 35 నుండి 50 రోజుల దశలో ఉన్నప్పుడు ఎకరాకు 200 కేజీల జిప్సం వేయడం వల్ల కాయలో నూనె శాతం పెరిగి నాణ్యమైన దిగుబడి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఫరీదా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో అమర్నాథరెడ్డి

# బద్వేల్ నియోజకవర్గం సమస్యలు పరిష్కరించండి

**డీఆర్సీ సమావేశంలో పస్తావించిన డిసిసిబి చైర్మన్ మంచూరు ..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 7:**
కడప డీఆర్సీ సమావేశంలో బద్వేల్ నియోజకవర్గం ప్రజా సమస్యలపై డిసిసిబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చర్చించారు. తొట్టిగారిపల్లె సగిలేరు నుండి మడకలవారిపల్లి వరకు 67 రోడ్డులో సెంట్రల్ లైటింగ్ తగినంతగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిపై పశువులు తరచుగా రోడ్డు పైకి రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి పశువులు చనిపోవడం, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కొన్ని ఏరియాలలో సర్వీస్ రోడ్డు కూడా లేదన్నారు. వేమలూరు వంతెనపై సోమశిల వెనుక జలాలు పెరగడం వలన వేమలూరు, ముత్తుకూరు, కామస ముద్రం, మాడపూరు, మణ్యంవారిపల్లె, కమలకూరు గ్రామ పంచాయతీల్లోని 30 గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. వంతెన మీదుగా 12 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే మండల కేంద్రం అట్లూరుకు చేరుకునే అవకాశం ఉండగా, ప్రస్తుతం బద్వేలు మీదుగా 120 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేమలూరు లోలెవల్ వంతెన ఎత్తుగా నిర్మించేందుకు గతంలో 22 కోట్లు నిధులు మంజూరు చేశారు.త్వరగా ఆ పనులు పూర్తి చేయాలని కోరారు.



డిఆర్సీ సమావేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మంచూరు

బద్వేల్ పెద్ద చెరువు, చెన్నంపల్లి చెరువు, నియోజకవర్గంలో చాలా చెరువులు నీటితో నిండి ఉన్నాయి, కానీ ఆ నీటిని రైతులు వాడుకోవడంలో ఉన్నాయి సమస్యల గురించి వివరించారు . నీటి పారుదల తూములు మరమ్మత్తులో ఉన్నాయని, కాలువలు పూడిక తీయకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే పూర్తి చేయాలని కోరారు ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు వెంటనే ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి కృషి

**అమరాపురం (తెలుగోడు), జనవరి 7**
గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ఏ.పీ.ఎం. ముత్యాలప్ప కోరారు. స్థానిక ఐపి కార్యాలయంలో వివో లీడర్లు, అనిమినేటర్లు కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీ ముత్యాలప్ప మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో



పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు




మాట్లాడుతున్న ఏపీఎం ముత్యాలప్ప

బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్ తదితర వాటి ద్వారా రుణాలను అందించడం జరుగుతుందన్నారు. విజన్ వన్ లో వచ్చిన సూచికలు, మార్పులు, అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.సి. లు నాగరాజు, వీరేష్ గోపాల్ కృష్ణ, భాస్కర్, గ్రామైక్య సంఘం లీడర్లు పాల్గొన్నారు.

# రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 7**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల మేలుకోసం నిర్వహిస్తున్న మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు టిడిపి నేతలు పేర్కొన్నారు.బుధవారం మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమములో తహసిల్దార్ స్వర్ణలత, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు,సూర్య ప్రకాష్,లక్ష్మనారాయణ, సర్పంచ్ చిన్న మునలప్ప,మండల శీన,డీలర్ తిరుపతయ్య,గొర్తి శివయ్య,దామోదర్ నాయుడు,కృష్ణమూర్తి, కాటమయ్య,అంజి, బోయపాటి రాము,



పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నేతలు

దిలీప్,కుంటాల రాము, సదాశివ,లక్ష్మనారాయణ,వీఆర్వోలు ప్రసాద్, ముత్యాలప్ప, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు అణిచివేయాలి

**చోరీలు నియంత్రణపై ప్రత్యేక దృష్టి.. నిబద్ధతతో విధులు నిర్వర్తించండి.. ముదిగుబ్బ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ .. ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..**

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 7**
ముదిగుబ్బ అప్ గ్రేడ్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ వార్షిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ , లాకప్ గది, రిసెప్షన్ కౌంటర్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు లాంగ్ పెండింగ్ , చీ ఱ్రా ా, కేసులు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహిళ డెస్క్ ను పరిశీలించి మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చూడాలని ఆదేశించారు. పట్టుబడిన వాహనాలు వాటి యొక్క కేసుల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షంచారు. అనంతరం సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. స్థానిక ఎన్నికల రాబోతున్న తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , కోడి పందాలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని సూచించారు. మహిళా పోలీసులు గ్రామాలకు వెళ్లాలి అక్కడ సమస్యలను తెలుసుకొని పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు, గంజాయి, సైబర్ మోసాలు, పోక్సో కేసులు , నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

నేరస్తులు, రౌడీ షీటర్లు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్,రాత్రి వేళల్లో గస్తీలు పెంచాలన్నారు. చోరీలు నియంత్రించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. సిబ్బంది విధులు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈ వార్షిక తనిఖీలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సీసీ చిరంజీవి,సిఐ శివ రాముడు ,సిబ్బంది ఉన్నారు.





రమణారెడ్డికి నివాళులర్పిస్తున్న రెడ్యం దంపతులు

# వైయస్సార్‌సీపీ నేత రమణారెడ్డి మృతి

**రెడ్యం దంపతుల నివాళులు..**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 7:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి తోడల్లుడు, పార్టీ సీనియర్ నాయకులు ఇరగం రెడ్డి రమణారెడ్డి (56) అనారోగ్యంతో కన్నుమూశారు. వైయస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వారి సతీమణి రెడ్యం లక్ష్మ ప్రసన్న బుధవారం చిన్న శింగనపల్లె గ్రామంలోని రమణారెడ్డి నివాసానికి చేరుకున్నారు. రమణారెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన రెడ్యం దంపతులు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. అఖిల భారత రెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డికి రమణారెడ్డి బావ అవుతారు. ?ఈ సందర్భంగా రెడ్యం దంపతులు మాట్లాడుతూ.. రమణారెడ్డి తమకు సమీప బంధువని, మంచి వ్యక్తిత్వం కలిగిన ఆయన ఇంత చిన్న వయసులో మరణించడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



వెంకట సుబ్బమ్మ మృతికి నివాళులర్పిస్తున్న బద్వేల్ వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

# వెంకట సుబ్బమ్మ మృతికి నివాళులు

**బద్వేల్ వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి .**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 7:**
పోరుమామిళ్ల టౌన్, తంబాబాయి వీధికి చెందిన రాళ్లపల్లి వెంకటసుబ్బయ్య తల్లి శ్రీమతి వెంకట సుబ్బమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, వెంకట సుబ్బమ్మ పార్థివ దేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమములో వైకాపా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బద్వేల్ వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి

**జీ-రామ్-జీ స్కీం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆర్థిక సాయం అందించండి.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి..**

**న్యూఢిల్లీ (తెలుగోడు), జనవరి 7**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. బుధవారం పోలవరం పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం... కేంద్ర హోం మంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల అమలుపై వీరిద్దరూ చర్చించుకున్నారు. అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. దీని వల్ల రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగడంతో పాటు రాష్ట్ర ప్రజల ఆశ నెరవేర్చినట్టు అవుతుందని చెప్పారు. అలాగే ఇటీవల ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన జీ రామ్ జీ పథకంలోని కొన్ని అంశాల నుంచి రాష్ట్రానికి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఏపీపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అమిత్ షాకు సీఎం వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు కేంద్రం ఇప్పటికే సహకరిస్తోందని ఇదే తరహా సహకారాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షమ కార్యక్రామాలు, తాజా పరిణామాలపై వీరిద్దరు చర్చించుకున్నారు.







మాట్లాడుతున్న విద్యార్థి విభాగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య నాయకులు

# ఎన్నికలలో హామీలు అమలు చేయమంటే అక్రమ కేసులు

### విద్యార్థి విభాగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య

**అనంతపురం రూరల్, (తెలుగోడు), జనవరి 7 :**
రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేస్ ఎన్ఎస్యువై రాష్ట్ర సమన్వయకర్త నరేష్ వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జైలుకు పంపడాన్ని ఖండించారు. ఈ రాష్ట్రంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు మీ ఇంట్లో ఉన్నటువంటి ఆస్తులు అడగడం లేదన్నారు. ఎన్నికలలో ఏవైతే హామీలు ఇచ్చారో విద్యార్థులకు యువజనలకు వాటిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో పెట్టినటువంటి దొంగ కేసులను బయటికి తోడి విద్యార్థి యువజన సంఘాల నాయకులను జైలుకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులను కేసుల ద్వారానో జైల్లోకు పంపడం ద్వారానో రౌడీ షీట్లు ఓపెన్ చేయడం ద్వారానో విద్యార్థి యువజన ఉద్యమాలను అనిచివేయాలని చూస్తూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పులు ప్రశ్నిస్తే వారి పైన కేసులు పెడతారా అని మన ప్రభుత్వం వస్తే మీకు విద్యార్థులకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి నేరుగా తీసుకురండి మేము కేసులు పెట్టడం అరెస్టు చేయడం గృహనిర్బంధాలు చేయడం ఇలాంటివి మా ప్రభుత్వంలో ఉండదని చెప్పిన నారా లోకేష్ గారు ఈరోజు మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన ఎలా కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన పెట్టినటువంటి అక్రమ కేసులు వేయాలని విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై పెట్టిన రౌడీషీట్ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు హనుమంతు వినోద్ ధనుంజయ శ్రీనివాసులు మంజునాథ్ పులి కార్తికేయ శేఖర్ నవీన్ నాని సమీర్ బాబ్జాన్ తేజ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు

### మంత్రి అచ్చెన్నాయుడు ..

**/గుంటూరు (తెలుగోడు), జనవరి 7 :**
మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు.

**కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న మిర్చికి రుణాలు..**

ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన మిర్చికి రుణాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రఅబశ్రీశ్రీబాబు ఆదేశించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మిర్చి మార్కెట్ యార్డులకు వస్తోందని, స్థానిక రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా లావాదేవీలపై పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను పూర్తిగా రికార్డు చేస్తున్నామని, నూటికి నూరు శాతం ఇఉక్రాప్ నమోదు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే నల్లి తామర వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రవాణాకు ధర నిర్ణయించడం జరుగుతుందని, అంతకంటే తక్కువ ధరకు వచ్చిన వారిని అడ్డుకోవద్దని కోరారు. కోల్డ్ స్టోరేజ్ లలో ఉన్న సరుకు కూడా మిర్చి యార్డుకు రావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం. విజయ సునీత, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డి.సి.సి.బి చైర్మన్ హరిబాబు, ఎగుమతిదారులు, రైతులు, కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.





తిరుమలలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కె పార్థసారథి

# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం.. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

పుట్టపర్తి,
ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పథకాలను సత్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అధికారులను కోరారు. పుట్టపర్తి సత్యసాయి కలెక్టరేట్ లో బుధవారం కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీ పార్థసారథి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా)సమావేశంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.
కనీస వయస్సు 60 ఏళ్లకు పైబడి ఉన్నప్పటికీ ఆధార్ కార్డులో తక్కువ వయసు ఉండడం వల్ల ఇలాంటి వారికి పూర్తిగా పెన్షన్ రావడం లేదనీ ఇలాంటి వాటికి తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే తీసుకొచ్చిన ఇలాంటి ఘటనలు కూడా మా దృష్టికి వచ్చాయని సత్వరమే ప్రభుత్వానికి పంపి వాటికి తగిన పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గర్భిణీ మహిళలు ప్రసవ సమయంలో ఎదుర్కొంటున్న వాటి సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ



టర్బుటిలిన్ అనే ఇంజక్షన్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో పేద మహిళలకు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. అంతేకాకుండా ప్రసవ సమయంలో మహిళలకు రక్త నివారణ కోసం అల్ట్రా సౌండ్ హ్యాన్స్ డ్యూజర్ పరికరాన్ని జిల్లా కేంద్రంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఇది ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు . తప్పనిసరిగా వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్యాంప్రసాద్ హామీ ఇచ్చారు. అదేవిధంగా 2024బి 2025లో పుట్టపర్తి నియోజకవర్గం లో పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి ద్వారా మంజూరైన 304 పనులకు 18.28 కోట్ల నిధులు వచ్చాయని ఇవి ఏ స్థాయిలో ఉన్నాయో వెల్లడించాలని అధికారులను కోరారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గారి ప్రత్యేక చొరవతో రూ 6.38 కోట్లు సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని , వీటిలో ఎన్ని పనులు పూర్తయ్యాయని ఇంకా ఎన్ని అసంపూర్తిగా నిలిచిపోయాయో వివరాలు వెల్లడించాలని జిల్లా అధికారులను కోరారు.
అదేవిధంగా బాబా శతజయంతి వేడుకల సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పుట్టపర్తి నియోజవర్గం లో 19 రోడ్లకు రూ.33.88 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. ఇందుకు నియోజకవర్గ ప్రజల తరఫున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మంజూరైన 19 పనులు ఎప్పటిలోగా టెండర్లు పిలుస్తారు ఈ పనులను ఎప్పటినుంచి ప్రారంభిస్తారని జిల్లా పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు. వీటి పనులను మరో నెలలో టెండర్లు పిలిచి త్వరగా పనులు మొదలయ్యేలా చూస్తామని పంచాయతీరాజ్ చేసి మురళీమోహన్ ఎమ్మెల్యేకు వివరించారు.
పుట్టపర్తి నియోజకవర్గంలో సామూహిక మరుగుదొడ్లు ఎన్ని నిర్మించారని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. అంతే కాకుండా నిర్మించిన మరుగుదొడ్లను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మంజూరైన మరుగుదొడ్లు మార్చిలోగా నిర్మించకపోతే ఆ నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితులు ఉన్నాయని త్వరగా పనులు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 60 సామూహిక మరుగుదొడ్లు మంజూరయ్యాయ ని వీటిలో 40





వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్నాయని ఏడు ఇంకా మొదలు పెట్టలేదని మరో ఎనిమిది నిర్మించలేని స్థితిలో ఉన్నాయనీ ఎమ్మెల్యే దృష్టికి ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి వివరించారు.అదే విధంగా 108 సర్వీస్లులు సకాలంలో ఘటనా స్థలానికి వెళ్లడం లేదని సకాలంలో వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా వైద్య అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై వైద్య అధికారులు ప్రత్యేక దృష్టి సాదించి ప్రమాద సమయంలో 108 సర్వీస్ను వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ జ్ఝఐ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి నియోజకవర్గంలో ఎక్కువ సోలార్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యుత్ అధికారులకు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేసేలా నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని మోడల్ గా ఎంపిక చేయాలని కోరారు. ఆమడ గూరు మండలంలో ఆమడ గూరు గ్రామాన్ని మోడల్ గా తీర్చిదిద్దడానికి తాను ఈ గ్రామాన్ని ఎంపిక చేసుకున్నా నీ ఇక్కడ పీఎం సోలార్ ఘర్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసేలా ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టేలా ప్రజల్లో తీసుకొస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. ఆ దిశగా ఆ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి వీటిని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మంత్రి మోర్య భరద్వాజ్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టేమ్ వెంకటేష్ , జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ధి ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయండి

### సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ .. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు ..

సిపిఐ శతాబ్ధి ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయాలని సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ , ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు పిలుపునిచ్చారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం అంజినేయులు అధ్యక్షతన జరిగింది. 18వ తేదీ ఖమ్మంలో జరుగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు ఈసందర్భంగా వేమయ్య, రాజేంద్ర బాబు మాట్లాడుతూ 2026 జనవరి 18 న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగసభ జరుగుతున్నదని పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకుంటున్నదాని. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాలు పార్టీ ఆవర్భవించిన కాన్పూర్ 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశ వ్యాపితంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయనీ. బ్రిటీష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారన్నారు. కాన్పూర్, మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ళలో నిర్భందించారన్నారు.
అయినప్పటికీ కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు, కార్మికులు, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సి.పి.ఐ. నిర్వహించిందన్నారు. ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు, ఎనెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పరణతో ఎన్నెన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సి.పి.ఐ. తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదన్నారు.
భూమికోసం, భుక్తికోసం నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగాలతో, మూడువేల గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాలభూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టుపార్టీది. పున్నప్రవాయిలర్, తెభాగ లాంటి వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యునిస్టు పార్టీది. ఫలితంగానే పాలకులు భూసంస్కరణ చట్టం, గరీభీహఠావో, బ్యాంకుల జాతీయకరణ అనేక సంస్కరణలను చేయాల్సివచ్చింది. పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టుపార్టీ అని తెలిపారు.
ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జింక చలపతి, కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, మధు, నల్ళజోడు పవన్ కుమార్, కదిరప్ప, బాలస్వామి, వినోద్ కుమార్, మహదేవ్, వేమ నారాయణ, శేషం మహేంద్ర, చలపతి నాయుడు, మధు నాయక్, ఈఎస్ వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు



# గంగపుత్రుల మధ్య కూటమి చిచ్చు!

### అక్కున చేర్చుకున్న వైసిపి!

ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా బక్క చిక్కి మూలబడిన గంగపుత్రులను ఆదుకుని,అక్కున చేర్చుకోమని 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబును విన్నవించుకోవడానికి వెళితే తోలుతీస్తా,తొక్క తీస్తానని ఆగ్రహం వ్యక్తం చేశాడు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గంగపుత్రులను అగ్ర భాగాన నిలబెట్టి అక్కున చేర్చుకున్నాడు.ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా గంగపుత్రులకు మూడు ఎమ్మెల్యేలు,ఒక రాజ్యసభ, ఒక మంత్రి,రాయలసీమ నుండి ఇద్దరు,కోస్తా నుండి ఒకరు, ఉత్తరాంధ్ర నుండి ఒకరు చొప్పున ఎమ్మెల్సీలను చేసి చట్టసభలకు పంపాడు. గంగపుత్ర ముద్దుబిడ్డ కోలా గురువులు ఎమ్మెల్సీగా ఓడిపోతే విశాఖపట్నం జిల్లా సహకార కేంద్రం బ్యాంకు చైర్మన్ గా చేయడంతో పాటు వైసిపి జిల్లా అధ్యక్షునిగా నియమించి గౌరవించాడు.
చరిత్రలో మొట్టమొదటిసారి గంగ పుత్రులకు నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నలుగురు చైర్మన్ లు, 72 మంది రాష్ట్రస్థాయి డైరెక్టర్లను చేసి రాజకీయ గుర్తింపు తెచ్చాడు. సముద్రతీర ప్రాంతాలలో ప్రాణాలకు తెగించి,చేపలు వేటాడి, మత్స్య సంపదను సృష్టిస్తున్న మత్స్యకారుడికి వేట నిషేధ సమయంలో అప్పటివరకు ఇస్తున్న మత్స్యకార భరోసా 4000 రూపాయలను 10000 రూపాయలకు పెంచి, అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచినే అర్హులందరికీ అందించాడు.కూటమి తన ఎన్నికల మేనిఫెస్టోలో మత్స్యకార భరోసా రెట్టింపు చేసి 20వేల రూపాయలు ఇస్తామని చెప్పి మొదటి సంవత్సరం పూర్తిగా ఎగ్గొట్టి,మత్స్యకారుల ఉసురు తీసింది.వైసీపీ ప్రభుత్వం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారునికి అప్పటివరకు ఇస్తున్న ఐదు లక్షల రూపాయలను 10 లక్షల పెంచి ఇచ్చింది.డీజిల్ సబ్సిడీ ఆరు రూపాయల నుండి తొమ్మిది రూపాయలకు పెంచింది, కేవలం ఈ ఒక్క పథకం ద్వారానే సుమారు లక్ష 35 వేల మంది మత్స్యకారులకు 450 కోట్లు ఖర్చు చేసింది.
మత్స్యకారుల అభివృద్ధికి ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్ర లో భాగంగా 9 ఫిషింగ్ హార్బర్లు,నాలుగు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు,మత్స్య యూనివర్సిటీ,ప్రతి నియోజకవ వర్గ కేంద్రంలో ఫిష్ హబ్,సెంటు స్థలం ఉంటే 10 లక్షలతో ఫిష్ మాల్ ఏర్పాటు, తద్వారా ఫిష్ మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధి చేశారు.
చంద్రబాబు పాలనలో చిన్నాభిన్నమైన ఆక్వారంగాన్ని గాడిలో పెట్టడానికి ఆక్వా రైతులకు ఇస్తున్న కరెంటు ఛార్జ్ సబ్సిడీ యూనిట్ మూడు రూపాయలు నుండి ఒకటిన్నర రూపాయలు తగ్గించడం ద్వారా సుమారు 2700 కోట్లు చెల్లించారు,ఇది కాకుండా అదనంగా అప్పటివరకు చంద్రబాబు ప్రభుత్వం లో ఉన్న బకాయిలను కూడా చెల్లించారు.
మత్స్య రంగానికి సంబంధించి అన్ని అంశాలలో ఏపీని భారత ప్రభుత్వం 2021లో ఉత్తమ రాష్ట్రంగా గుర్తించి,ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 12న బహుమతి ప్రధానం కూడా చేసింది. మత్స్య ఉత్పత్తులలో దేశంలోనే రాష్ట్రం 30 శాతం వాటాకు ఎదిగింది.స్థూల విలువ జోడింపులో 2014-15 లో 4.6 శాతం ఉన్న వాటా 2020-21 లో 9 శాతం అభివృద్ధి చెందింది.2014-15 లో 19.78 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న మత్స్య ఉత్పత్తులు,2021-22లో ఏకంగా 48.13 టన్నులకు చేరుకుంది.ఇవి అభూత కల్పనలు కావు, ఎవరైనా ఎప్పుడైనా మత్స్య రంగ వెబ్సైట్లో చూసుకోవచ్చు.ఒక జాతి కనుమరుగు కాకుండా ఉండడానికి ప్రభుత్వాలు ఇంతకంటే ఏమి చేయగలవు. ఐదు సంవత్సరముల కాలం లోనే ఒక జాతికి ఇంత మేలు జరిగిందంటే,అదే ప్రభుత్వం నేడు కొనసాగి ఉంటే ఇంకెంత మేలు జరిగి ఉండేదని గంగపుత్రులు తలుచు కుంటున్నారు.



నేడు కూటమి ప్రభుత్వం గంగ పుత్రులకు తగినంత న్యాయం చేయకపోగా గొంతులలోతు కష్టాలలో కూరుకుపోయిన గంగపుత్రులను మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఆప్కాబ్ ఎన్నికల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గంగ పుత్రులను అడ్డంగా చీల్చి,ఐకమత్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నది.
గత వైసిపి ప్రభుత్వం రాయలసీమలో గణనీయమైన జనాభా కలిగి గంగపుత్ర ఉపకులమైన బెస్త జాతి కను మరుగైపోతున్న విషయాన్ని గమనించి చరిత్రలోనే మొట్టమొదటగా బెస్త కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఈ రాష్ట్రంలో బెస్త కులం అంటూ ఒకటి ఉన్నదని బయటి ప్రపంచానికి తెలియజేసింది.అదే కులానికి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారు.అయితే నేడు కూటమి ప్రభుత్వం కొల్లేరు తీర ప్రాంతంలో బెస్తలు లేరన్న విషయం తెలిసి నకిలీ కుల ధ్రువీకరణ పత్రాన్ని పొందిన పట్టపు కులానికి చెందిన వ్యక్తికి బెస్త కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టి బెస్తల ను అవమానించింది. రాష్ట్రవ్యాప్తంగా బెస్తలు ఇది తప్పు అని చెప్పినా ఖాతరు చేయలేదు. ఆప్కాబ్ చైర్మన్ పదవి ఎలక్షనా,సెలక్షనా అనే పరిజ్ఞానం కూడా లేకుండా, మత్స్య శాఖ పట్ల ఏమాత్రం అవగాహన లేని కింజారపు అచ్చం నాయుడు గారికి ఆ శాఖను కేటాయించడం వల్ల ఆగమేఘాల మీద కొల్లు పెద్దిరాజును ఆప్కాబ్ కు చైర్మన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించేసారు.ఆ తరువాత అది సెలక్షన్ కాదు ఎలక్షన్ అని నాలుక కర్చుకుని వెంటనే రద్దుచేసి,అతనిని సంతృప్తి పరచడం కోసం అతని కులానికి సంబంధం లేని అంటే అగ్నికుల క్షత్రియ కులానికి సంబంధం లేని మత్స్యకార కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించారు. మత్స్యకార కార్పొరేషన్ లో సభ్యత్వం కలిగిన కులాలు వాడబలిజ, జాలరి,నెయ్యల,పట్టపు,గూండ్ల,వీరెవ్వరికీ అందులో అవకాశం ఇవ్వలేదు. ఎటువంటి సంబంధం లేని అగ్నికుల క్షత్రియ కులానికి కట్టబెట్టి మత్స్యకార కులాలకు తీవ్రమైన అన్యాయం చేశారు.
ఆప్కాబ్ చైర్మన్‌గా కడపకు చెందిన రాంప్రసాద్ పేరు ప్రకటించినప్పుడు, చాలాకాలం తర్వాత రాయలసీమ బెస్తలకు ఆప్కాఫ్ చైర్మన్ పదవి దక్కుతుందని సంతోషపడ్డారు. ఆ తరువాత అచ్చం నాయుడు,కొల్లు రవీంద్ర వర్గపోరుతో ఇద్దరు రాయలసీమ బెస్తల మధ్య అగ్గి రగిలించారు. కొల్లు రవీంద్ర రాంప్రసాద్ పేరు, అచ్చన్న నవీన్ కుమార్ పేరు ప్రతిపాదించారు. ఇది గమనించిన కొల్లు తన వర్గీయులతో కోర్టు ద్వారా ఎన్నికల ఆదేశాలను తీసుకువచ్చారు.అది తెలుసుకున్న అచ్చం నాయుడు కోపోద్రిక్తుడై ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో చూస్తానని నా పుట్టలో వేలు పెడితే కుట్టనా అన్నట్లు నా శాఖలో నీ పెత్తనం ఏంటని చంద్రబాబు గారి ద్వారా వాయిదా వేయించాడు.దీనికి తగ్గట్టుగా మత్స్య శాఖలో ఏమాత్రం అవగాహన లేని కమీషనర్ ను నియమించడం మరో మెలిక.ఇందులో అచ్చన్న వైపున చంద్రబాబు,కొల్లు వైపున లోకేష్ నిలబడడం కొసమెరుపు.ఇందులో గేమ్ చేంజర్ ఎవరో తెలియదు.ఆఫ్ కాఫ్ చైర్మన్ పదవి బెస్తలకు ఎవరికి వచ్చినా రాయలసీమ బెస్తలు సంతోష పడతారు. కానీ ఈ తంతు నిజంగా బెస్తలకు ఆప్కాబ్ చైర్మన్ పదవిని కట్టబెట్టడానికి కాదు. ఆప్కాఫ్ కు జాతీయ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ సి డీసీ) ద్వారా మత్స్య సహకార సంఘాలను 182 (ఎఫ్ ఎఫ్ సి వో )లుగా అభివృద్ధి చేయడం కోసం 1274 కోట్ల రూపాయలు మంజూరు అయింది, అందులో 637 కోట్లు విడుదల చేశారు, ఈ స్కీం అభివృద్ధి చేయడం కోసం ఇప్పటికే 50 మంది తమకు కావాల్సిన వారిని నియమించుకొని ఒక్కొక్కరికి నెలకు లక్ష రూపాయలు చొప్పున జీతం ఇస్తూ నియమించుకొన్నారు. దీనిని బట్టి వీరి వర్గ పోరు ఈ నిధులపై పెత్తనం కోసమేనని,ఇది ఏమాత్రం గంగపుత్రులను ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవడం కోసం కాదని రుజువయింది.
ఈ తంతు అంతా ఇప్పటికే అనైక్యతతో, బలహీనంగా ఉన్న రాయలసీమ బెస్తలను అడ్డంగా చీల్చి,మరింత బలహీన పరచడమే. ఇదంతా గమనిస్తున్న రాయలసీమ బెస్తలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన మమ్ములను రాజకీయ,సామాజిక,ఆర్థికంగా ఆదుకోకపోయినా పరవాలేదు మా మధ్య తగాదాలు పెట్టొద్దని,ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో బెస్తలు ఐక్యమై కూటమి ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**-వి రమణ, మాజీ డైరెక్టర్, బెస్త కార్పొరేషన్, అనంతపురం.**



# మా ఇంటి బంగారంతో సమంత

సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి..
మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.





# దృశ్యం-3 ఏప్రిల్‌లో విడుదల



మలయాళం నుంచి క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చి దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ప్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడీ ప్రాంచైజీలో అందరినీ మెస్మరైజ్ చేసేందుకు మరోసారి దృశ్యం 3 కూడా వస్తోంది. మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 గత సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ఇక ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రకటన రానే వచ్చింది. దృశ్యం ఎంతోమందిని ప్రభావితం చేస్తూ ఇప్పటికీ క్యూరియాసిటీతో ఎదురుచూసేలా చేస్తున్న సినిమా అని అన్నాడు డైరెక్టర్ జీతూ జోసెఫ్. ఎలాంటి భారీ అంచనాలు పెట్టుకోకుండా చూసే ప్రాంచైజీ ఇదని.. దృశ్యం 3ఏప్రిల్ తొలివారంలో మీ ముందుకు వస్తోందని ప్రకటించాడు. మొత్తానికి మూవీ లవర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టు రిలీజ్‌కు సంబంధించి డైరెక్టర్ జీతూ జోసెఫ్ క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ చాలా రోజుల క్రితం షేర్ చేసిన ఫొటో ఒకటి ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. దశ్యం ప్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్.

# ఆగని దురంధర్ దూకుడు

ఇప్పటికే రు.1240 కోట్లు వసూళ్లు ధురంధర్ సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకెళు_తున్నది. ఆ ఫిల్మ్ కలెక్షన్ల జోరు తగ్గడం లేదు. తాజాగా ఆ ఫిల్మ్ ఓ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన హిందీ భాష చిత్రంగా ధురంధర్ ఘనత సాధించింది. ఇప్పటి వరకు హిందీ భాషలో ధురంధర్ సినిమా రూ.1240 కోట్లు ఆర్జించినట్లు ఫిల్మ్ మేకర్స్ పేర్కొన్నారు. ఆదిత్య థార్ డైరక్షన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా ప్రస్తుతం సంచలనాలు నమోదు చేస్తున్నది. జియో స్టూడియోస్ ప్రకారం ఆ ఫిల్మ్ కేవలం హిందీ భాషలోనే ఇప్పటి వరకు 1240 కోట్లు ఆర్జించింది. భారత్‌లో ఇప్పటి వరకు 968 కోట్లు ఆర్జించింది. ఇక విదేశాల్లో ఆ సినిమాకు 272 కోట్లు వచ్చాయి. దురంధర్ 2 చిత్రాన్ని మాత్రం హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆ ఫిల్మ్ ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానున్నది. అయితే తొలి పార్ట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న కారణంగా.. ఆ ఫిల్మ్ సీక్వెల్‌ను పలు ఇతర భారతీయ భాషల్లో రిలీజ్ చేసే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు. రిలీజైన తర్వాత ధురంధర్ చిత్రం హిందీ భాషలో పలు రికార్డులు నెలకొల్పింది. కేవలం 16 రోజుల్లోనే ఇండియాలో 500 కోట్లు వసూల్ చేసింది. ఇది బాలీవుడ్‌లో రికార్డు. ఇక ఆ తర్వాత అదే వేగంతో 600, 800, వెయ్యి కోట్ల క్లబ్‌కు చేరుకున్నది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.